జగన్నాథం ఆలోచనలు చుట్టూ అలుముకున్న వాతావరణంలా చాలా గజిబిజిగా వున్నాయి. దట్టమైన చీకటి, చిక్కనైన వాన, వాటికి దోహదం చేస్తూ వీచే చలిగాలులు. కారు తలుపులు వేసున్నా, ఏ సందులో నుండో కాస్త గాలి, కొంత తడి లోనికి ప్రవేశిస్తూంది.

త్రోవ కనిపించడం లేదు. ఆ చీకటిని, ఆ నుందటి వాన తెరల్ని ఆ కారు లైట్లు ఛేదించలేకపోతున్నాయి. జగన్నాథం మెల్లగా కారును నడుపుకుంటూ ముందుకు పోతున్నాడు.

జగన్నాథం పూనాలో మంచి పేరున్న డాక్టరు. పెద్ద ప్రాక్టీసుంది. పూనాలో పెద్ద భవంతిని కట్టుకుని అక్కడే సెటిల్ అయ్యేడు. అతనికి పూనాలో, బొంబాయిలో చాలామంది స్నేహితులున్నారు. పూనాలో అతనికి బాగా దగ్గరవాడైన ఓ ఆంధ్ర స్నేహితుని కొడుక్కి విశాఖపట్నంలోని ఓ ఇండస్ట్రియలిస్ట్ కూతుర్నిచ్చి వివాహం చేసేరు. ఆ పెళ్ళికని మొగపెళ్ళివారితో కలిసి జగన్నాథం విశాఖపట్నానికి వచ్చేడు.

జగన్నాథానికి అయిదు సంవత్సరాల క్రితం భార్య చనిపోయింది. ఇద్దరు కుమార్తెలకూ గొప్ప సంబంధాలే చేసేడు. జగన్నాథం అల్లుళ్ళిద్దరూ న్యూయార్కులో ఒకతను, బోస్టన్‌లో ఒకతను ఇంజనీర్లుగా పనిచేస్తూ అమెరికాలోనే స్థిరపడిపోయేరు. జగన్నాథానికి మగ సంతానం లేదు.

అల్లుళ్ళిద్దరూ అతనిని అమెరికా వచ్చి, అక్కడ మెడిసన్ ప్రాక్టీసు చేయమని కోరేరు. జగన్నాథం చిరునవ్వుతో ఖచ్చితంగా చెప్పేసేడు

"చూడండి బాబూ! నా వయస్సు ఏభై సంవత్సరాలు దాటింది. ఈ వయస్సులో నేను అమెరికా వచ్చి స్థిరపడలేను. ఏ మొక్కైనా చిన్నదిగా వున్నప్పుడే ఒకచోట నుండి తీసి మరోచోట నాటితే బ్రతికి ఎదగగలదు. వృక్షాన్ని ఊడబెరికి మరోచోట పాతితే ప్రయోజనముండదు. నా జీవితాన్ని ఇండియాలోనే గడపనీయండి."

ఇంతకీ జగన్నాథానికి ఇన్ని సంవత్సరాలుగా తనకు అలవాటైన ప్రదేశాన్ని వదలుకొని దూర తీరాలకు పోవడమిష్టం లేదు.

చిత్రమేమంటే జగన్నాథం మెడిసన్ చదివేడు విశాఖలోనే. తరువాత మెడికల్ ఆఫీసరుగా మిలటరీలో చేరి, పూనాలోనే మిలటరీ నుండి బయట పడి అక్కడే ప్రాక్టీసు చేయ నారంభించేడు. ఇన్ని సంవత్సరాల తరువాత జగన్నాథం మళ్ళీ విశాఖపట్నానికి వచ్చేడు.

తను విద్యార్థిగా వున్న రోజులలో అలా సముద్ర తీరం మీదుగా భీమిలి వరకు స్నేహితులతో కలిసి పోయేవాడు. త్రోవ పొడవునా చక్కని ప్రకృతి దృశ్యాలే. మళ్ళీ పోవాలని బుద్ధి పుట్టి ఆడపెళ్ళివారింట్లోని ఓ కారుని తీసుకుని ఆ సాయంత్రం భీమిలి వచ్చేడు.

భీమిలి బీచి మీద రాత్రి ఎనిమిది వరకూ




# విధురం

— యర్రంశెట్టి వరలక్ష్మీదేవి

కూర్చుని, ఆకాశాన మేఘాలు దట్టంగా అలుము కోడం చూసి తిరిగి విశాఖకు బయలుదేరేడు. మరో పదిహేను నిమిషాలకు గాలివాన మొదలై క్రమేపి ఉధృతమైంది. చాలా తాపీగా కారును నడుపుకుంటూ రాత్రి తొమ్మిది దాటేక సగం త్రోవను మాత్రమే చేరేడు. మరి ముందుకు పోవడం కష్టంగా తోచింది. కాని చేసేదేమీ లేక ముందుకు సాగేడు.

ఇంతలో బాటకు అడ్డంగా ఒక యువకుడు నించొని కారుని ఆపమని చేతుల్ని ఊపడం చూసేడు. రోడ్డుకు ఓ నూరు అడుగుల దూరంలో వున్న ఓ ఇంట్లోని దీపం వెలుగు సన్నగా గోచరించింది. కారుని ఆపేడు జగన్నాథం. ఆ యువకుడు కారు తలుపు వద్దకు వచ్చేడు.

"దయచేసి నన్నూ, మా అమ్మనూ విశాఖ పట్నానికి మీ కారులో రానిస్తే మీ కెంతో ఋణపడతాను. మా అమ్మ తీవ్రమైన జ్వరంతో బాధపడుతూ వుంది. ఆమెను విశాఖకు తీసుకుని వెళ్ళి ఏ క్లినిక్కులోనో చేర్పించాలి. ప్లీజ్! కాదనకండి" అని ప్రాధేయ పడ్డాడు.

"మాడబ్బాయ్! నేనూ డాక్టర్నే. అదృష్ట వశాత్తూ అలవాటుగా నాతో నా మెడిసన్ బాగూ వుంది. నన్నోసారి మీ అమ్మగార్ని చూడనీ. నా వల్ల కాకపోతే, అప్పుడు మీ ఇద్దర్నీ విశాఖపట్నంకు నా కారులో తీసుకొని వెళ్తా — సరేనా?"

ఆ యువకుని ముఖం ఎంతో ఆశతో వెలిగింది.

"చాలా థాంక్సండి — ఇలా రండి" అని కారులోని మెడిసన్ బాగునందుకుని కదిలాడు.

అదొక ఫారంలాగుంది. ఓ ప్రక్కగా ఎన్నో గేదెలున్నాయి. మరోపక్కన కూరగాయలు పండించే పెద్ద స్థలముంది. ముందుగా ఓ పెద్ద పెంకుటిల్లుంది. మధ్యన ఖాళీ స్థలం. చుట్టూ కాంపౌండు.

"మా ఫారమ్‌కి ఓ మెటాడోర్ వేనుంది సార్. అది మధ్యాహ్నం పని మీద విశాఖకు పోయింది. పని కాలేదనుకుంటా ఇంకా తిరిగి రాలేదు. ఈ గాలివానలో ఈ రాత్రి మరి తిరిగి రాలేదేమో. మా అమ్మకు ప్రొద్దున్న కాస్త నలతగా వుండేది. ఏదో మెటాసిన్ టాబ్లెట్లు వేసుకుంటే తగ్గిపోతుందనుకున్నాం. కాని ఇప్పుడిలా చాలా తీవ్రమైపోయింది. సరైన వేళకు దేవుడిలా మీరొచ్చేరు" అని ఆ యువకుడు చెప్తుంటే, ధైర్యం చెప్తూ అతడి భుజం తట్టేడు జగన్నాథం.

లోన గదిలోకి తీసుకుని వెళ్ళి, మంచం మీద పడుకున్న తల్లిని చూపించేడా యువకుడు మంచం పక్కన డాక్టరుగారి బాగును పెడ్తూ.

ఆమె అటు తిరిగి పడుకుని వుంది. జ్వర తీవ్రతతో మూలుగుతోంది.

"అమ్మా! డాక్టరుగారు వచ్చేరే" అని కొడుకు చెప్పగా, కొడుకు సహాయంతో మెల్లగా ఇటు తిరిగింది. బాధతో కళ్ళు తెరవలేక పోతోంది.

జగన్నాథం మంచంకు దగ్గరగా కుర్చీని లాక్కుని కూర్చున్నాడు. బాగులో నుండి స్టెతస్కోపును తీసి ఇటు తిరిగి ఆవిడ ముఖం లోకి చూసి నిర్ఘాంతపోయేడు. ఆమె వయస్సు నలభై అయిదు సంవత్సరాలుండొచ్చు. జుత్తు నల్లగా, ఒత్తుగా వుంది. ఏమీ నెరియలేదు. తీరైన కోల ముఖం. ఇంకా ఆమెలో సౌందర్య ఛాయ లున్నాయి. ఏవో గత కాల స్మృతులు జగన్నాథం మదిలో మెదలనారంభించేయి.

ఆమెను పరీక్షించి తన బాగులో నుండి తీసి ఓ ఇంజక్షనిచ్చేడు. ఏవో మాత్రలు తీసి ఓ మాత్రను ఆమెచేత మింగించి, మరో ఆరింటిని ఆ యువకుడి చేతికిచ్చేడు.

"రోజుకు మూడేసి మాత్రలివ్వండి, ఎనిమిది గంటల కొకటి చొప్పున. రెండు రోజులలో జ్వరం పూర్తిగా పోయి నార్మల్ కి వస్తుంది. ఈ రాత్రి మరే మందు అవసరం లేదు. మామూలు జ్వరమే. మీరేమీ గాభరా పడనవసరం లేదు" అని జగన్నాథం లేచి నించున్నాడు.

జగన్నాథాన్ని ఆ వరండా చివర నున్న మరో గదిలోకి తీసుకొచ్చి వాలు కుర్చీలో కూర్చోమన్నాడు.

"మీరు కాస్సేపు విశ్రాంతి తీసుకోండి డాక్టర్ — వర్షం తగ్గేక వెళ్ళొచ్చు!" అన్నాడా యువకుడు.

"బాబూ! నీ పేరు?" అనడిగేడు జగన్నాథం కుర్చీలో కూర్చుని.

"సత్యప్రకాష్."

"మరి మీ అమ్మగారి పేరు?" జగన్నాథం హృదయారాటం హెచ్చింది.

"గౌరీకాంతం."

జగన్నాథం మదిలో తుపాను వీచనారంభించింది.

"సార్! భోజనం చేద్దురుగాని నాతో రండి" అని సత్యప్రకాష్ పిలిచేడు.

"ఒద్దు బాబూ! నాకు ఆకలిగా లేదు. ఈ మధ్యాహ్నం ఆలస్యంగా భోజనం చేసేను, అదిన్నూ బరువైన పెళ్ళి భోజనం. నువ్వు భోజనం చేసిరా."

"సరే — మీకు వేడిగా కాఫీ పంపిస్తా" అని వెళ్ళిపోయేడు సత్యప్రకాష్.

జగన్నాథం కుర్చీలో జారగిలబడి కళ్ళు మూసుకున్నాడు. ఆమెను చూడగానే తను పోల్చుకున్నాడు ఆమె తన గౌరేనని. అదే రూపం - అదే అందం. అనుమానం లేదు. ఆ జ్వరతీవ్రతలో గౌరి తనను పోల్చుకుందో లేదో అన్న సంశయంలో పడ్డాడు జగన్నాథం.

ఆలోగా పనివాడు కాఫీ తెస్తే త్రాగి కప్పును ప్రక్కన పెట్టేసేడు. పనివాడు ద్వారం వద్ద తలుపుకు ఆనుకుని కూర్చున్నాడు, బాబుగారికి ఏమేనా కావలిస్తే తెచ్చివ్వడానికి.

జగన్నాథం మనోవేగంతో పాతికేళ్ళు వెనక్కు పోయేడు.

## అందం చూడవయా ...

కాషియర్ లత: సార్ నాకో ముప్పై రోజులు సెలవు కావాలి. నా అందం తగ్గుతోందని అనుమానంగా వుంది. అందుకే బ్యూటీ క్లినిక్‌లో చేరాలని అనుకుంటు న్నాను.

మేనేజర్: అసలా అనుమానం ఎందుకొచ్చింది?

లత: నేను డబ్బు ఇస్తున్నప్పుడల్లా కస్టమర్లు తిరిగి లెక్క చూసుకొంటున్నారు!

## ఇది నిజం

ప్రపంచంలో మిక్కిలి పెద్ద ఆసుపత్రి న్యూయార్క్‌లో వెస్ట్ బ్రెంట్ వుడ్‌లో వున్న "ది పిల్‌గ్రేమ్ స్టేట్ హాస్పిటల్" అనే పిచ్చాసుపత్రి. దీనిలో ప్రస్తుతం 3,816 పడకలున్నాయి. ఒకప్పుడు 14,300 పడకల దాకా వున్నాయి.

* వనితాజ్యోతి, మే 1990 *

అప్పుడు జగన్నాథం విశాఖపట్నంలోని కె.జి. హాస్పిటల్‌లో హౌస్ సర్జన్‌గా వుండేవాడు. మహారాణీపేటలో ఒకరింట్లో ఓ గదిని అద్దెకు తీసుకుని వుండేవాడు. ఆ ఇంటి యజమాని కో-ఆపరేటివ్ సొసైటీ ఆఫీసులో హెడ్ గుమాస్తాగా చేస్తుండేవాడు. వారి అమ్మాయి గౌరీకాంతం. సుమారు ఇరవై యేళ్ళ పడుచు. పసిడి ఛాయలో తీరుగా, అందంగా, సంపంగి మొగ్గలా వుండేది.

జగన్నాథానికి మెల్లగా ఆ అమ్మాయితో పరిచయం ఏర్పడింది. తరువాత క్రమేపీ దొంగతనంగా సముద్రతీరంలో కలసి మాట్లాడుకోడం, మేటనీ సినిమాలకు పోవడం వరకు ఆ స్నేహం ఎదిగి తరువాత ప్రేమగా మారింది. తరువాత ప్రేమ పాకాన పడి అతిరహస్యంగా అతని గదిలో అర్ధరాత్రి ఇరువురూ కలియడం వరకూ పోయింది. తనకు ఉద్యోగం రాగానే ఆమెను పెండ్లాడుతానని జగన్నాథం ఆ యువతి గౌరీ కాంతానికి మాటిచ్చేడు ఆమె తల మీద చెయ్యి వేసి.

హౌస్ సర్జన్ గిరి పూర్తవగానే మిలటరీలో షార్టు సర్వీసు కమిషన్ డాక్టరుగా ఉద్యోగం వచ్చింది. ఆ వార్త జగన్నాథం చెప్పగానే గౌరి కళ్ళ నిండా నీళ్ళు ఉబికేయి.

"నువ్వేమీ భయపడకు గౌరీ! నేను ఉద్యోగంలో చేరేక, నాకు ఇల్లు కుదరగానే వచ్చి నిన్ను పెళ్ళాడి నా వెంట తీసుకొని వెళ్తా. నిన్ను మోసగించను - నన్ను నమ్ము" అని చెప్పి రైలెక్కేడు.

కొత్త ఉద్యోగం, కొత్త వాతావరణం, కొత్త హోదా, కొత్త స్నేహాల మధ్యన క్రమేపీ బీద ప్రియురాలు గౌరిని మరచిపోయేడు.

తరువాత పూనాలో వుండగా అక్కడున్న ఓ మిలటరీ మేజర్ తెలుగతనితో పరిచయమై వారి ఏకైక పుత్రికను ఎంతో సంపదతో పెళ్ళాడి జగన్నాథం పూనాలో స్థిరపడిపోయేడు. అప్పటికి గౌరీకాంతం పూర్తిగా అతని స్మృతిపథంలో నుండి తొలగిపోయింది.

జగన్నాథం ఇద్దరు కుమార్తెలు వివాహమై దూరంగా అమెరికాలో వుండిపోయేరు. అయిదేళ్ళ క్రితం అతని భార్య కల్పనాదేవి చనిపోయింది. జగన్నాథం ఏకాకి అయేడు. తను ఆదరిద్దామన్నా, తనను ఆదరించడానికైనా తన వద్ద తనవారెవరూ లేకుండా అయింది.

ఇన్నేళ్ళకు మళ్ళీ తలవని తలంపుగా జగన్నాథానికి అతన్ని నమ్ముకుని మోసపోయిన గౌరీకాంతం, ఆమె కొడుకు సత్యప్రకాష్ ఎదురయ్యేరు.

జగన్నాథం మనస్సంతా కలవరపడిపోయింది. ఆలోచనలో పడ్డాడు.

"ఆమె కొడుకు పేరు సత్యప్రకాష్ — తన పూర్తి పేరు సత్యప్రకాసం జగన్నాథం. అతడు తన కొడుకేనేమో! తను ఆమెను విడిచి పాతికేళ్ళయింది. ఆ యువకుడి వయస్సూ సుమారు పాతికేళ్ళలా వుంది. తన పేరే కొడుక్కి పెట్టుకుని వుంటుంది. తనకు వారసుడు దొరికేడు. అన్ని లక్షల తన సంపాదనను తనతో పంచుకునేందుకు, తన రక్తాన్ని పంచుకొని పుట్టినవాడే దొరికేడు. తనెవరో గౌరికి తెలిపి, తనతో గౌరిని, కొడుకుని తీసుకొని పూనాకు పోవాలి. వారక్కడికి రానంటే తను విశాఖలోనే మంచి భవంతిని కొని అక్కడే ప్రాక్టీసు చేసుకో వచ్చు, హాయిగా భార్యా, పిల్లడితో కలసి వుండి. ఈ విధంగానైనా తను గౌరికి చేసిన ద్రోహానికి నిష్కృతి కలుగుతుంది."

రాత్రి పదకొండు గంటలు దాటేక గాలివాన తగ్గిపోయింది. జగన్నాథం లేచి వించుని ద్వారం వద్ద కునికిపాట్లు పడుతున్న పనివాడిని పిలిచి అమ్మగారిని ఓసారి చూస్తానన్నాడు. పనివాడు జగన్నాథాన్ని అమ్మగారి వద్దకు తీసుకొని వెళ్ళి తను వెళ్ళిపోయేడు.

జగన్నాథం ఆమె గదిలోకి వెళ్ళేసరికి అతనిచ్చిన ఇంజక్షను, మాత్ర పనిచేసి ఆమె జ్వరం తగ్గుముఖం పట్టింది. ఆమె మంచం తల ప్రక్కకు తలగడాలను చేర్చి వాలి పడుకుని వుంది. కళ్ళు తెరచింది.

ఆమె తననేమి నిందలు చేస్తుందోనని భయపడుతూనే ఆమె మంచం పక్కనున్న కుర్చీలో కూర్చున్నాడు జగన్నాథం. ఆమె అతణ్ణి తేరిపార చూసింది. ఆమె హృదయంలో గత కాల వేదన ఉవ్వెత్తున కెరటంలా లేచి పడింది. ఆమె మెదడులో అతని స్మృతులు అగ్నిపర్వతంలా బ్రద్దలయేయి. ఆమెలో ఆవేశం పొంగుతున్నట్టుగా ఆమె ఎగసిపడే గుండెలే తెలియజేస్తున్నాయి.

వెంటనే ఆమెను పలకరించే ధైర్యం లేక కాస్సేపు మౌనంగా జగన్నాథం కూర్చున్నాడు. కాస్సేపటికి ఆమె తమాయించుకుని విషాద పూరిత చిరునవ్వుతో—

"బాగున్నారా?" అని పలకరించింది.

"నువ్వు నన్ను పోల్చుకున్నావా గౌరీ?" అని మెల్లగా అడిగేడు జగన్నాథం.

"మిమ్మల్ని చూడగానే పోల్చుకున్నాను. మీరేమీ పెద్దగా మారలేదు."

"నన్ను క్షమించు గౌరీ! నేను నీకు ద్రోహం చేసిన మాట నిజమే — నన్ను మన్నించు. నాకిప్పుడెవ్వరూ లేరు. నా భార్య అయిదు సంవత్సరాల క్రితం పూనాలో చనిపోయింది. నా ఇద్దరు



పోలికలు

## గృహిణికి చిట్కాలు

* స్పిరిట్‌తో తుడిస్తే అద్దాలు తళతళ లాడుతూ కాంతివంతంగా తయారవుతాయి.

* మాంసాన్ని నిల్వ చేసేందుకు మీ ఇంట్లో ఫ్రిజ్ లేకపోయినా ఫర్వాలేదు. వినిగార్‌ను పయోగించి మాంసాన్ని తాజాగా వుంచు కోవచ్చు.

* తోలుతో చేసిన చేతి తొడుగుల్ని శుభ్రం చేయటం ఓ పట్టాన సాధ్యం కాదు. ఓ సబ్బు ముక్కకి కొంచెం గోరు వెచ్చని పాలు కలిపితే పని సులభమవుతుంది.

* మాంసం, చేపలు, వుల్లిపాయలు వేసేందుకు వాడిన పాత్రలకు వాసన త్వరగా పోదు. వీటిని శుభ్రం చేసేందుకు వాడే నీటిలో ఓ నిమ్మ చెక్క వేసి ఫలితం చూడండి.

* పళ్ళరసం తీసి చక్రాన్ని వాడడానికి ముందు దాన్ని వెచ్చని నీటిలో ముంచితే రసం తీయటం సులభమవుతుంది.

* టేబిల్ సొరుగు సరిగ్గా కదలకుండా పట్టు పడితే ఏం చేయాలి? కొసలకు మైనం పూస్తే అది హాయిగా కదులుతుంది.

* బట్టల మీద బాల్ పాయింట్ పెన్ మరకలు పడ్డాయనుకోండి, వాటిని మామూలుగా నీళ్ళలో జాడించే ముందు ఆ మరకల మీద కొంచెం ఉడికలాన్ అద్దితే మరకలు మటుమాయం.

* జున్నును కోసేటప్పుడు పదునైన కత్తికన్నా మొద్దుబారినది ఉపయోగించటం మేలు.

* ఏపిల్ పండ్లను ఒకదానికొకటి తాకకుండా విడిగా వుంచితే ఎక్కువ సేపు తాజాగా వుంటాయి.

* నిమ్మకాయలు కొనేటప్పుడు పల్చని తోలు వున్న వాటిని ఎంచుకోండి. వాటిలో రసం ఎక్కువగా వుంటుంది.

* కూరగాయల్ని ఉడికించబోయే ముందుగానే ఆ నీటిలో అవసరమైన ఉప్పు కలపడం మంచిది. మాంసాహారం తయారు చేసేటప్పుడు స్టవ్ మీది పాత్రలు దించే ముందు ఉప్పు కలపాలి.

* వెలుగుతున్న కొవ్వొత్తులు గదిలోని సిగరెట్ వాసనని మాయం చేస్తాయి.

* ఏదయినా గాజు వస్తువు కిందపడి ముక్కలుగా పగిలిపోతే - చిన్న చిన్న గాజుముక్కల్ని తుడిచేందుకు తడి తువ్వాల్ని వాడండి.

* కాఫీ, టీ, జ్యాస్ మరకలు పోవాలంటే ఓ చిట్కా. తినే సోడాలో నీటిని కలిపి మరకలు పడిన చోట రుద్దండి. అరగంట పోయాక తడి స్పాంజ్‌తో తుడిస్తే చాలు.

* గాయం తగిలిన చోట ఐస్ గడ్డను కొంచెం సేపు అద్దితే నొప్పి, వాపు తగ్గుతాయి.

* చేదుగా వున్న మందు తాగక తప్పని పరిస్థితి ఏర్పడితే ఏం చేయాలి? నోట్లో రెండు మూడు ఐస్ ముక్కలు కొంచెం సేపు వుంచుకున్న తర్వాత మందు తాగండి. చేదు రుచి తెలీదు.

* మరీ పొగలు వచ్చేంత వరకు నూనె వున్న పాత్రల్ని స్టవ్ మీద వుంచరాదు. అలా చేస్తే భగ్గున మంటలు రేగే ప్రమాదం వుంది. ఆహార పదార్థాల రుచి మారటమే కాక మీ కళ్ళకు బాధ కూడా కలుగుతుంది.

* చేతికి అంటిన చేప వాసన ఎంతకీ వదలక పోతే వెనిగార్‌తోగాని, ఉప్పుతోగాని చేతుల్ని రుద్దుకోండి.

* కేరట్, బంగాళా దుంపలపై తొక్కు వలవడానికో సులభ మార్గం వుంది. వేడి నీటిలో బాగా మరిగించండి. అలా కాస్సేపు వుంచి చన్నీటిలో వేయండి. పై తొక్కు సులభంగా వూడి వచ్చేస్తుంది.

– సాహిత్య

కుమార్తెలూ వివాహమయేక తమ కుటుంబాలతో అమెరికాలో స్థిరపడిపోయేరు. నేను ఏకాకిని, నాకు పూనాలో పెద్ద మేడ, మంచి ప్రాక్టీసు, బ్యాంకులో ఎన్నో లక్షల నా ఆర్జన వున్నాయి. నీ మెడలో తాళిగట్టకపోయినా నువ్వు అప్పటికీ, ఇప్పటికీ నా భార్యవేనని నా భావన. నువ్వు, సత్యప్రకాష్ నాతో వచ్చేయండి — అన్నట్టు సత్యప్రకాష్ నా కొడుకే కదూ?''

ఆమె నిశితంగా అతని ముఖంలోకి చూసింది కాస్సేపు. తరువాత గంభీరంగా జవాబిచ్చింది — "కాదు. వాడు నా కొడుకు — మీ కొడుకు కాదు.''

"అంటే — నువ్వు వేరొకర్ని వివాహం చేసుకున్నావా?'' జగన్నాథానికేమీ బోధపడ లేదు.

"మీరెలా అర్థం చేసుకున్నాసరే.''


"ఏమైనాసరే — మీరిద్దరూ నాతో వచ్చేయండి. నా ఆస్తి అంతటికి సత్యప్రకాష్‌ని వారసుడిగా చేస్తాను. నా శేష జీవితాన్ని మీతో గడపనీయి. ఈ విధంగానైనా నన్ను నిష్కృతి చేసుకోనియ్యి'' అని జగన్నాథం వేడుకున్నాడు.

"క్షమించండి — మీతో మరి మాట్లాడలేను. ఈ జ్వరం వల్ల, ఈ నీరసం వల్ల నా కళ్ళు తిరుగుతున్నాయి. దయచేసి వెళ్ళిపోండి.''

ఇంతలో ఆమె కొడుకు సత్యప్రకాష్ గదిలోకి వచ్చేడు.

"నాయనా సత్యా! వర్షం తగ్గిపోయింది. డాక్టరుగారు వెళ్ళిపోతున్నారు. అతనికి ఫీజు ఇచ్చి పంపించు'' అని మెల్లని స్వరంతో చెప్పి కళ్ళు మూసుకుంది.

జగన్నాథానికి తెల్సింది — ఆమె తనని జన్మలో క్షమించదని. చేసేదేమీ లేక లేచి



వినయని సత్యప్రకాష్‌ని అనుసరించి బయటకు వెళ్ళేడు.

గౌరీకాంతమ్మకు తెలుసు తన బ్రతుకు పూలు వాడిపోయినాయని, అవి మళ్ళీ వికసించి పరిమళించడం అసంభవమని, తనకా విధురం తప్పదని.

పాతికేళ్ళుగా ఆ మోసగాడు జగన్నాథం జ్ఞాపకాలతో, ఎన్నో కష్టనిష్టూరాలతో, అవమానాలతో, వేదనతో జీవితాన్ని గడపగలిగిన తను, మరి శేషజీవితాన్నిలాగే గడపలేదా? పాతికేళ్ళ క్రితమే జగన్నాథంతో తన బ్రతుకు బంధం తెగిపోయింది. అలాంటిది ఇన్నేళ్ళ తరువాత తన జీవితంలోకి జగన్నాథం మళ్ళీ ప్రవేశించ జూడడం ఎంత సాహసం!

తను ఎన్నో కష్టాలతో, వెతలతో తను పాపఫలమైన సత్యప్రకాష్‌ని పెంచి పెద్దచేసి తన కొడుకుగా తీర్చిదిద్దుకుంటే, ఆస్తి, ధనం ఎర చూపి సత్యప్రకాష్‌ని జగన్నాథం తన కొడుకుగా చేసుకుందామనుకోడం అత్యాశే అనుకుంది.

నిరాశతో, దిగులుతో తిరిగిపోతున్న జగన్నాథం విడిచిన వేడి నిట్టూర్పు బయట వీచే గాలిలో కలిసిపోయింది. ●